క్లుప్తంగా

'ఆర్‌కే' విద్యార్థులకు అభినందన



కామారెడ్డి అర్బన్ : తెలంగాణ విశ్వవిద్యాలయం స్థాయిలో డిగ్రీ బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీఏ కోర్సుల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన కామారెడ్డి ఆర్‌కే డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులను రజత, బంగారు పతకాలతో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆరతి అభినందించారు. శుక్రవారం ఆర్కే విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించగా సీఈవో ఎం జైపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. అధ్యాపకులు ప్రసన్న, సైదయ్య, నవీన్‌కుమార్, గోవర్ధన్, గంగాధర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే మద్యం విక్రయించాలి



మద్నూర్(జుక్కల్) : వైన్స్ దుకాణాల్లో మద్యాన్ని ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించ రాదని బిచ్కుంద ఎక్సైజ్ ఎస్సై నాగేశ్ ఆదేశించారు. మండల కేంద్రంలోని వైన్స్ దుకాణాలను శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని మాత్రమే దుకాణాల్లో విక్రయించాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, ఎక్సైజ్ సిబ్బంది శ్రీధర్, అనిత, దేవిసింగ్ ఉన్నారు.

పాఠశాలలో పనుల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆత్మకమిటీ పనులను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్ పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫామ్స్‌ను అందజేశారు. ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో అనిత, హెచ్ఎం మదుసూధన్ రాజ్ ఉన్నారు.

కుక్కల బెడదను నివారించాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని బీజేపీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజుకు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో కుక్కల బెడద విపరీతంగా పెరిగిందని వీటి నివారణకు తగిన చర్యలను తీసుకోవాలని వారు విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకిషన్, ప్యాలాల రాములు, నర్సింలు, సతీష్ తదితరులున్నారు.

ఎఫ్ఐఆర్ ప్రతులు ఇవ్వాలి




బాన్సువాడ : తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై నమోదైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌ల కాపీలను ఇవ్వాలని శుక్రవారం బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణకు మలిదశ ఉద్యమకారులు వినతిపత్రం అందజేశారు. మలిదశ ఉద్యమకారుల ఫోరం సభ్యులు ఉడుత గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో 2009 నుంచి 2014 వరకు ఉద్యమకారులపై నమోదైన కేసుల ఎఫ్ఐఆర్ జిరాక్స్ కాపీలను ఇవ్వాలన్నారు.

నియామకం



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నస్రుల్లాబాద్ మండల పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా గునిగెరి హన్మాండ్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు 3వ సారి హన్మాండ్లును అధ్యక్షులుగా తీర్మానించారన్నారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీచంద్, ఉపాధ్యక్షుడిగా సంజీవులు, మహిళా కార్యదర్శిగా సుజాతను నియమించామన్నారు.

గ్రామాల్లో ఎంపీవో పర్యటన



భిక్కనూరు : మండలంలోని బస్వాపూర్, మల్లుపల్లి ఇనసన్నపల్లి గ్రామాల్లో ఎంపీవో రాజుకిరణ్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రతి గ్రామంలో శుక్రవారం డ్రైడేను పాటించాలని డ్రై డే నిర్వహించారు. జీపీ కార్యదర్శులు ఉన్నారు. మండల పరిషత్ ఎంపీవోగా పదవీబాధ్యతలు స్వీకరించిన రాజుకిరన్‌రెడ్డిని రామేశ్వర్‌పల్లి వీడీసీ మాజీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సరెడ్డి శుక్రవారం సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు.



బాన్సువాడలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ఆర్డీవో రమేశ్ రాథోడ్



పిట్లంలోని గౌరారంలో..



నస్రుల్లాబాద్‌లో..

సీజనల్ వ్యాధులపై అవగాహన

జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయా మండలాల్లో అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



డోంగ్లీలో మాట్లాడుతున్న వైద్యురాలు శ్రీలేఖ



పెద్దకొడప్‌గల్ ప్రభుత్వ పాఠశాలలో..



నస్రుల్లాబాద్‌లో..



పాల్వంచపేటలో..

'ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటా'

రామారెడ్డి : మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డిని కాదని కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించారని, వారికి అన్నివేళలా అండగా ఉంటానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామ రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

భిక్కనూరు : మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 37 మందికి చెక్కులు అందజేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, నేతలు పిట్ల రాజయ్య, నాగర్తి నరేందర్‌రెడ్డి, రెడ్డిగారి రమేష్ రెడ్డి, మాలే లక్ష్మి తిరుమలేష్ పాల్గొన్నారు.

రాజంపేట : రాజంపేట మండలం కామారెడ్డి నియోజకవర్గం గ్రామాలకు చెందిన 8 లబ్ధిదారులకు రైతువేదికలో ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రాజేశం, ఎంపీవో రఘురాం, బీజేపీ మండలాధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ ఉన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 21మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, తహసీల్దార్ సంజయ్‌రావ్, ఎంపీవో ప్రవీన్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.



బీబీపేటలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్

బీబీపేట: మండలంలో 42మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే వెంటక రమణారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రిలీఫ్ ఫండ్ కోసం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు రంజిత్‌గౌడ్, పోసు శివ, నక్క రవి తదితరులున్నారు.

మాచారెడ్డి : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి అన్నారు. మాచారెడ్డిలో 42,పాల్వంచలో 18 మందికి చెక్కులు శుక్రవారం ఆయన చెక్కులు అందజేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకటరెడ్డి,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట బాల్ రాజు,జిల్లా కార్యదర్శి నరసింహచారి, మండలాధ్యక్షుడు బూస సురేష్ పాల్గొన్నారు.

కామారెడ్డి క్రైం : కామారెడ్డి మండలం, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్‌లో మొత్తం 84 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

బడ్జెట్‌లో రైతులకు ప్రాధాన్యత ఇవ్వడంపై హర్షం



రాజంపేట : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రాధాన్యత ఇవ్వడంపై రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. రైతును రాజుగా చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గురువారం బడ్జెట్ సమావేశంలో రైతులకు పెద్ద ఎత్తున బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పీహెచ్‌సీ ఏర్పాటు కోసం సభా దృష్టికి తీసుకెళ్లడంపై హర్షం వ్యక్తం చేశారు. హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. డివిజన్ అధ్యక్షులు మదన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, జిల్లా ఎస్టీసెల్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, మండల ఉపాధ్యక్షులు శ్రీధర్, భస్సీ లాల్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు



కామారెడ్డి క్రైం : కామారెడ్డి అంగడిబజార్‌లో ఉన్న పట్టణ దుర్గమ్మ, ఊరడమ్మ ఆలయ ఉత్సవాలకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా సదర్ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. సంఘ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో సందడి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారం గ్రామంలో కొచ్చెరి మైసమ్మ పండుగ సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ముందు రోజు అమ్మవారికి సమర్పించిన బోనాలను ఇళ్లకు తీసుకెళ్లారు. అనంతరం వన భోజనాలు చేసి మైసమ్మ జాతరలో పాల్గొన్నారు. వందల ఏళ్ల చరిత్ర గల అమ్మవారికి ప్రతి ఏడు ఆషాడ మాసం చివరి శుక్రవారం గ్రామస్తులు పండుగ నిర్వహిస్తామన్నారు.

ఘనంగా దుర్గామాతకు బోనాలు

పిట్లం(జుక్కల్): మండలంలోని రాంపూర్ గ్రామంలో గ్రామస్థులు అందరు కలిసి శుక్రవారం



దుర్గామాత బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ప్రధానవీధుల గుండా డప్పు, వాయిద్యాలతో ఊరేగింపుగా కుర్తి గేట్ వద్ద ఉన్న దుర్గామాత ఆలయానికి చేరుకొని బోనాలు నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపులో శివసత్తుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

దేవునిపల్లిలో..



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు బోనాల పండగను నిర్వహించారు. ఆషాఢమాసంలో భాగంగా గ్రామంలోని పోచమ్మ అమ్మవారికి గ్రామస్తులు బోనాలతో శోభాయాత్ర నిర్వహించి అమ్మవారికి బోనాలను సమర్పించారు. గ్రామస్తులు సురేందర్, గోపి, సాయిలు తదితరులున్నారు.

లిటిల్ స్కాలర్స్‌లో..



కామారెడ్డి రూరల్ : పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగని ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల పండుగలు పురస్కరించుకొని విద్యార్థులు వివిధ వేషాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం పున్న రాజేష్, పున్నా అరుణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బారడి పోచమ్మ పండుగ



మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండలంలోని సిర్పూర్‌లో బారడి పోచమ్మ పండగను శుక్రవారం భక్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నూతన బారెడు పోచమ్మ ఆలయాన్ని నిర్మించడంతో గ్రామస్తులు ఉత్సవాలు నిర్వహించారు. మహిళలు పోచమ్మకు నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని కాటేపల్లి గ్రామస్తులు శుక్రవారం ఊర పండుగ(పస్క పండుగ)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చెరువు సమీపంలోని ఎర్రమన్నుకుచ్చకు చేరుకొని వర్షాలు సమృద్ధిగా కురిసి పడిపంటలు బాగా పండాలని దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధి కోసమే సభలు



తాడ్వాయి జీపీలో సభను నిర్వహిస్తున్న అధికారులు



లింగంపేటలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. తాగునీరు, వీధిలైట్లు హరిత హారం తదితర వాటిని తీర్మానించారు. జీపీ లెక్కలు చదివారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాజిద్‌అలీ, కార్యదర్శి బాలు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని తీర్మానం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలు అంశాలపై తీర్మాణం చేసినట్లు కార్యదర్శి శ్రావణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జీపీలో ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్ మిషన్ ఓడియఫ్ ప్లస్ సుస్థిరతపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో కుక్కలు, కోతుల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని, సొసైటీ పక్కన ఇరిగేషన్ కాల్వ కల్వర్టును త్వరగా నిర్మించాలని తదితర సమస్యలను గ్రామస్తులు లేవనెత్తారు. వారంరోజుల్లో వాటిని పరిష్కరిస్తామని ఎంపీడీవో నరేష్ గ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, వైద్య సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



గాంధారి(ఎల్లారెడ్డి) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఆయన గాంధారిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్డు డివైడర్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ భాగ్యలక్ష్మి, జీపీ కార్యదర్శి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో బీజేపీ నాయకులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో కామారెడ్డి జిల్లాతో పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించకపోవడంతో పాటు ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో జాప్యాన్ని నిరసిస్తూ వారు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, బీజేపీ నాయకులు బాలకిషన్, దేవేందర్ ఉన్నారు.

పల్లెబాటలో అధికారులు



తాడ్కోల్‌లో మొక్క నాటుతున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్



మొక్క నాటుతున్న తహసీల్దార్ క్రాంతికుమార్

- ఉత్సాహంగా వనమహోత్సవం
- ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు, జీపీల్లో తనిఖీలు

బాన్సువాడ రూరల్ : మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేష్ ప్రతిరోజు రెండు మూడు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటుతున్నారు. శుక్రవారం మండలంలోని తాడ్కోల్, కొత్తాబాది, తిర్మలాపూర్, మొగులాన్ పల్లితండా జీపీల పరిధిలో ఆర్డీవో పర్యటించి క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాలను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసి గ్రామస్తులకు ఆరోగ్య సలహాలు అందించాలని ఏఎన్‌యంలను సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. జీపీ కార్యదర్శులు, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యానారాయణరెడ్డితో కలిసి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని ముగ్దుంపూర్ జీపీలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ క్రాంతికుమార్ మొక్కలు నాటారు. వన మహోత్స కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఫీల్డ్అసిస్టెంట్ గంగారాం తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం అన్నారు. మండలంలోని కృష్ణాజీవాడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనీఫాం దుస్తులను పంపిణీ చేశారు. ఈనెలాఖరు వరకు 100శాతం మొక్కల పంపిణీని పూర్తిచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తిని నిరోధించాలన్నారు. మెనూప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ఎంపిడీవో సయ్యద్ సాజిద్‌అలీ, డీఈ సంగమేశ్వర్, ఎంఈవో రామస్వామి, ఏపీఎం రవీందర్, కార్యదర్శి చంద్రకళ తదితరులున్నారు.

ఆన్‌లైన్‌లో విద్యార్థుల హాజరు నమోదు చేయాలి



పిట్లం(జుక్కల్) : మండలంలోని మద్దెల చెరువు, గౌరారం గ్రామాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలను శుక్రవారం మండల విద్యాధికారి దేవిసింగ్ సందర్శించారు. విద్యార్థుల ముఖ గుర్తింపు యాప్ ద్వారా హాజరు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. హెచ్ఎం సుంక్య, శంకర్, సిబ్బంది అరుణ్ కుమార్, మధుసూదన్ ఉన్నారు.

మెడికేర్‌లో రక్తదాన శిబిరం

కామారెడ్డి అర్బన్ : స్థానిక మెడికేర్ ఆస్పత్రిలో శుక్రవారం డెంగీ వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక ఏరియా ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు గాంధారిలో న్యాయ విజ్ఞాన సదస్సు

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఏఎస్సై గంగారాం శుక్రవారం తెలిపారు. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మైనార్టీలకు బడ్జెట్ కేటాయింపుపై హర్షం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి రూ.3వేల కోట్లు కేటాయింపడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమాం పేర్కొన్నారు.

సర్కారు బడిలో గుడ్లు మాయం

రామారెడ్డి: పోసానిపేట ప్రాథమిక పాఠశాలను శుక్రవారం గ్రామస్తులు సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ పాఠశాలలో 55 మంది విద్యార్థున్నారు. గుడ్లను లెక్కించగా 49 మాత్రమే ఉండడంతో మిగతా గుడ్ల గురించి ఆరా తీశారు. ఆరు గుడ్లు టీచర్ బ్యాగ్‌లో కనిపించాయి. దీనిని వీడియో తీసిన గ్రామస్తులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ విషయమై మండల విద్యాధికారి యోసెఫ్‌ను వివరణ కోరగా.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

లింగంపేటలో ఆరోగ్య శిబిరం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు కార్యదర్శి శ్రావణ్‌కుమార్ తెలిపారు. జ్వరాలతో బాధపడుతున్న 21 మంది జ్వరాలతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు హిమబిందు పర్యవేక్షణ పరీక్షలు చేశామన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని దేవాయిపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 102మందికి పరీక్షలు నిర్వహించారు. కంటివైద్యులు రాజశేఖర్, సూపర్ వైజర్లు నక్షత్ర తదితరులున్నారు.

దోమకొండలో..

దోమకొండ : మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయం వద్ద శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేద వైద్యురాలు కీర్తన వైద్య శిబిరం నిర్వహించి వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై వివరించారు. ఆయుర్వేద వైద్య సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, ప్రసాద్, గ్రామానికి చెందిన శ్యాంసుందర్‌గౌడ్ తదితరులున్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

రాజంపేట : మండలంలోని కొత్తగా పట్టాదారు పాసుబుక్ వచ్చిన రైతులు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి సూచించారు. రైతు మరణిస్తే ప్రభుత్వం రూ. 5 లక్షల బీమా పరిహారం ప్రభుత్వం ద్వారా సంబంధిత నామినీకి వస్తుందన్నారు. దరఖాస్తులను వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలను తెలుసుకోవాలి

కామారెడ్డి అర్బన్ : కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మూడు చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన చేసుకోవాలని, అన్ని సెక్షన్లు, వాటి శిక్షలు మారినందున తెలుసుకోవడం మన బాధ్యతగా భావించాలని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్, న్యాయవాది ఎంఏ సలీం అన్నారు. డీపీఎంలు సుధాకర్, రవీందర్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే.రాధ, కార్యదర్శి గోదావరి, సభ్యులు తదితరులున్నారు.